ప్రచురణ యోగ్యమైనది

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము.
సివిల్ అప్పిలేట్ జూరిస్ డిక్షన్.
సివిల్ అప్పీల్ నెంబర్. 7574/2014.

మెస్సర్స్ ఎస్.ఇ.గ్రాఫైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - అప్పీలు దారు(లు)

మరియు

తెలంగాణ రాష్ట్రము మరియు ఇతరులు - ప్రతివాది (లు)

మరియు

సివిల్ అప్పీల్ నెంబర్లు 10433/2014, 2084/2015, 4098/2016, 4099/2016, 8452/2016, 10670/2016, 3349/2018 మరియు ఎన్.ఎల్.పి.(సివిల్) నెంబర్లు 19961/2015, 6880/2019.

తీర్పు :-

ఏ.ఎమ్.ఖన్‌విల్‌కర్, న్యాయమూర్తి

సివిల్ అప్పీల్ నెంబర్లు 7574/2014, 10433/2014, 2084/2015 మరియు సివిల్ అప్పీల్ నెంబర్లు 5345/2019.

(ఎస్.ఎల్.పి.(సి) నెంబర్ 6880/2019 ద్వారా

1. ఎస్.ఎల్.సి.నెంబర్ (సి) 6880/2019 దాఖలు అమోదించబడినది.

2. ఈ సివిల్ అప్పీళ్ళు ఏపిజిఎస్‌టి చట్టం 1957 లేక ఏపివ్యాట్ చట్టం 2005 లేక తెలంగాణ రాష్ట్ర వ్యాట్ చట్టం 2005, దేనికి సంబంధిస్తే దానిలో, పొందుపరచిన అంశముల క్రింద వేయబడిన అప్పీళ్ళును తిరస్కరిస్తూ, అప్పిలేట్ అధారిటిచే జారీ చేయబడిన ఉత్తర్వుల నుండి ఉత్పన్నమైనవి. దీనికి భూమిక ఏమనగా, అప్పీలుదారు పన్ను చెల్లింపుదారు ఈ క్రింద సూచించబడిన ముందస్తు నిబంధన పాటించుటలో విఫలము చెందినాడు.

i) ఒప్పుకున్న బకాయి యొక్క లేక మంజూరైన కిస్తీల యొక్క చెల్లింపునకు దాఖాలా జమ చేయక పోవుట.

ii) మదింపు చేయు అధారిటీ మదింపు చేసిన పన్ను మరియు సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరానికి మదింపుదారు ఒప్పుక్కు పన్ను మధ్య గల వ్యత్యాసంలో పన్నెండున్నర శాతం (12.5%) చెల్లించిన రుజువు దాఖలు పర్చకపోవుట.

పై అంశములను పురస్కరించుకోని అప్పీలుదారు / మదింపుదారు సంబంధిత దాఖలు చేసిన అప్పీలు యొక్క సెక్షన్ 21(2) ఏపిజిఎస్‌టి చట్టం 1957, నందలి రెండవ ప్రోవిజో లేక సెక్షన్ 31 క్రింద రెండవ ప్రోవిజో మరియు ఏపివ్యాట్ చట్టం, 2005 యొక్క సెక్షన్ 33 (2) క్రింద ప్రోవిజో అనుసరించి తిరస్కరించవలసినదిగా ప్రార్థింపనైనది. తెలంగాణా రాష్ట్ర చట్టముల గురించి కూడ ఇదే విధమైన పరిస్థితి ఏర్పడును.

3. ఉన్నత న్యాయస్థానము సంబంధింత అప్పిలెంట్ యొక్క సదరు రిట్ పిటిషన్ వారి తీర్పును అంకమ్మ ట్రెడింగ్ కంపెని. వర్సెస్ - అప్పిలేట్ డెప్యిటి కమిషనర్ (సి.టి) గుంటూరు మరియు ఇతరుల **(1)** కేసులోని తీర్పును మరియు ఇతర తీర్పులను అనుకరించుచు కొట్టివేయబడినది.

---

1. **(2011) 44 వివిఎస్‌టి189 (ఏపి)**

సదరు అంకమ్మ ట్రెడింగ్ కంపెని (పైనా చెప్పిన) కేసు తీర్పును గౌరవ అత్యున్నత న్యాయస్థానం వారు దానిని వ్యతిరేకించి మెస్సర్స్ ఇన్నోవేటివ్ సిస్టమ్స్, రిప్రజెంటెట్ బై దాని మేనేజింగ్ పార్టనర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రిప్రజెంటెడ్ బై ప్రధాన కార్యదర్శి **(2)** , విషయం అప్పీలు దారు ఉన్నత న్యాయస్థానం దృష్టికి తెచ్చినాడు. సదరు కేసు నందు, ఈ న్యాయస్థానం నిష్పష్టంగా చూపించినను, ఉన్నత న్యాయస్థానం ద్విసభ్య తీర్పు అయినటువంటి అదే న్యాయస్థానంలో ఇవ్వబడిన తీర్పును (అంకమ్మ ట్రెడింగ్ కంపెని (పైనా ఉదహరించిన) అనుకరించి అప్పీలుదారు యొక్క కేసును కొట్టివేసి, అప్పీలుదారు వేసిన అప్పీలును అనుమతించుచు, ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ప్రక్కకు పెట్టినది. అప్పీలుదారు అతని అప్పీలును పరిమిత కాలవ్యవధిలో వేసినను, మొదటి ప్రొవిజ్ లో సూచించబడినట్లు అసెస్సీ అధారిటి వారు సూచించిన అపరాధ సుంకము అయిన పన్నెండున్నర శాతం (12.5%) తేడాలోని పన్నును కాల పరిమితి ముగిసిన పిదప జమ చేయడము జరిగినది. అయినప్పట్టికి, పన్నెండున్న శాతం (12.5%) జమను అప్పిలేట్ డెప్యిటి కమిషనర్ (సి.టి) గారి ఉత్తర్వుల మేరకు జమ చేసినందున, ఉన్నత న్యాయస్థానం సదరు కేసులో జాప్యమును అనుమతించమని, ఈ కోర్టు అప్పిలేట్ అధారిటిని ఆదేశించును, వారిని అనగా అప్పిలేట్ అధారిటిని అప్పీలును యోగ్యతపై పరిష్కరిచమని ఆదేశించడమైనది.

---

2. సివిల్ అప్పీల్ నెంబర్. 2230 / 2015 (ఎస్ఎల్పి (సి) నెంబర్ 1832 /2015 తేది ఫిబ్రవరి 23, 2015 నాడు ఇవ్వబడినది.)

ఈ కోర్టు యొక్క తదుపరి నిర్ణయములు మెస్సర్స్ ఐఒటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ఎనర్జి సేవలు లిమిటెడ్, ఉపమేనజర్ (గణాంకములు) ద్వారా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, ప్రధాన సెక్రటరి **(3)** ద్వారా, మరియు మెస్సర్స్ రానిసతి ట్రేడింగ్ కంపెని దాని నిర్వాహణ భాగస్వామి మరియు వాణిజ్య పన్నుల అధికారి, గాజువాక మండలము, విశాఖపట్నం మరియు ఇతరులు **(4)** తీర్పులను విశ్వశించుచు, అప్పిలెంట్ మదింపు దారు తెల్పునది ఏనమగా ఉన్నత న్యాయస్థానము సదరు తీర్పులను నిర్లక్ష్యము చేయవలసినది కాదు. ఎందుకనగా బయటకు కనపడుచున్న కారణముచే, ఉద్ధేశ పూర్వకముగా రాజ్యంగములోని 142 అధికరణము అనుసరించి దానిని ఒక ఉదాహరణగా తీసుకొనజాలము, మెస్సర్స్ ఇన్నోవేటిల్ సిస్టమ్స్ (పైనా చెప్పిన) మరియు ఇతర కేసులలో ఈ కోర్టు తీర్పును ఏ విధముగా చూచినను, ఉన్నత న్యాయస్థానంలో ద్విసభ్య న్యాయమూర్తుల తీర్పును త్రోసివేసినట్లు అని తేలికగానే అర్థమగును.

---

3. సివిల్ అప్పీల్ నెం. 12077/2016 తేది. 14.12.2016 న నిర్ణయించబడిన.
4. సివిల్ అప్పీల్ నెం. 5339/2017 తేది. 17.04.2017 న నిర్ణయించబడిన.

హైకోర్టు ఆ నిర్ణయాలను నిర్లక్ష్యం చేయకూడదని అప్పిలెంట్ / అసెస్సీ కోరినారు. దానిని ఒక పూర్వ ప్రమాణముగా పరిగణించలేము, మరియు రాజ్యాంగములోని ఆర్టికల్ 142 ప్రకారం ఉద్దేశ పూర్వకంగా అధికారాలను ఉపయోగించు కోవడంలో ఉద్దేశించినది. మెస్సర్స్ ఇన్నో వేటింవ్స్ సిస్టమ్స్ (సుప్రా) లోని ఈ కోర్టు తీర్పు ఏవిధముగా చూచినను, ఈ ఉత్తర్వు యొక్క ప్రభావం హైకోర్టు యొక్క డివిజన్ బెంచ్ చేత వివరించబడిన సూత్రాన్ని అధికమించడమే అనడంలో సందేహము లేదు. ఎందుకనగా అంకమ్మ ట్రేడింగ్ కంపెని (సుప్రా) లోని తీర్పు మరియు ఇతర తీర్పులను ఈ న్యాయస్థానం సంక్లుప్త తీర్పు ద్వారా ఈ విషయాన్ని త్రోసివేసినది, ఎందుకనగా, ఈ న్యాయస్థానము ఒక సంక్షిప్త తీర్పు ద్వారా అప్పీలుపై తీర్పు వెలువరించినప్పటికీ సదరు ఉత్తర్వుపై అప్పీలు చేయుటకు గాను లీవ్ మంజూరు చేయుటకు ముందు అట్టి ఉత్తర్వుల యొక్క యోగ్యతపై ఎటువంటి పొరపాటు లేకుండా దృష్టి సారించినది. అంతేగాక, కున్ హేమొహమ్మద్ మరియు ఇతరులు వర్సెస్- కేరళ రాష్ట్రం మరియు ఇతరులు **(5)** లో వివరించిన విధంగా విలీనం సిద్ధాంతము ఆచరణలోనికి వస్తుంది. పై కేసులో ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ఈ ధర్మాసనము అభిప్రాయ పడినట్లు ఒక సారి స్పెషల్ లీవ్ మంజూరు చేసినచో ఈ కోర్టు యొక్క అప్పీల్ పరిధి తలుపులు తెరచి ఉంచినట్లే భావించవలెను. ఇంకా అటు పిమ్మట జారీ చేయబడిన ఎటువంటి ఉత్తర్వులైన అప్పిలేట్ ఉత్తర్వులై విలీన సిద్ధాంతమును ఆకర్షించును. అంతే గాక, సదరు తీర్పును వ్యతిరేకించినను లేదా మార్పు చేసినను లేక కొట్టి వేసినాను, లేదా సమర్థించినను ఎటువంటి తేడా లేదు. సదరు తీర్పు లిఖిత ప్రసంగము అయినను కాకపోయినను ఎటువంటి బేధము ఉండదు.

---

5. (2000) 6 ఎస్‌సిసి 359

4. దీనికి తోడు ఫిర్యాదీ (లు) – పన్ను చెల్లింపుదారు (లు) రంజిత్ ఇంపెక్సు వర్సెస్ అప్పిలేట్ డిప్యూటీ కమిషనర్ మరియు వేరొకరు **(6)**, కేసులో ఈ కోర్టువారు జారీ చేసిన తీర్పుపై ఆధారపడిరి, తమిళనాడు వ్యాట్ చట్టము, 2006 లోని విభాగము 51 ను బట్టి, అట్టి తీర్పులో వాడబడిన భాషతో పోలిక లేక పోయిననూ, కొంతలో కొంత అలాంటి నిబంధనే ఉండుట వలన దానిని తీసుకొనే సందర్భము ఏర్పడినది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి కూడా కాలవ్యవధి గూర్చిన నిబంధన కలదు. అది నిబంధనలకే నిబంధనగా పరిశీలనలో ఉన్నది. ఉన్నత న్యాయస్థానము వారి ద్విసభ్య ధర్మాసనము అంకమ్మ ట్రేడింగ్ కంపెనీ (సూప్ర) కేసులోని 25వ పేరాలో గల వాస్తవాలను ఈ విధంగా పరిశీలించిరి. నిబంధనలోని సంబంధిత విభాగము అట్టి చెల్లింపుల రుజువును నిర్ణీత గడువులోనే దాఖలు చేయాలని ప్రత్యేకముగా పేర్కొనలేదు. మరియు మొదటి నిబంధనలో పేర్కొన్న కాలవ్యవధిలోనే అప్పీలును తప్పని సరిగా దాఖలు చేయవలేననియు, అప్పీలును దాఖలు చేయుటలో జరిగిన అత్యధిక జాప్యమును అప్పిలేట్ అధారిటీ మాఫీ చేయవచ్చుననియు మరియు రెండవ నిబంధనలో నిర్దేశించినట్లు అట్టి గడువులోనే చెల్లింపులు చేయవలెనని నిర్ణయించిరి. అలా కాని పక్షంలో, అప్పిలేట్ అధారిటీ అప్పీలును నిరాకరించ వచ్చనియు వేరే విధముగా చెప్పాలంటే, అప్పీలును స్వీకరించ కూడదనియు నిర్ణయించిరి.

---

6. **(2003) 10 ఎస్‌సిసి 655**

5. కేసును దాఖలు చేయుట, తయారు చేయుట, కోర్టులో కేసును ప్రవేశ పెట్టుట అనువిషయమునకు, అప్పీలును విచారణకు చేపట్టుట అనగా కేసులోని అర్హతను బట్టి " స్వీకరించుట " అను విషయమునకు మధ్య గుర్తించబడిన స్పష్టమైన బేధము కలదని ఫిర్యాదీలు అభ్యర్థించు / ఒత్తిడి చేయుచున్నారు. ఒక వేళ రెండవ నిబంధనలో " అప్పీలు దాఖలు చేయునప్పుడు " చెల్లింపు మొత్తమునకు రశీదును రుజువుగా " జత చేయవలెనని" పేర్కొనినచో ఉన్నత న్యాయ స్థానమువారు ఫిర్యాదీలు సిఫారస్సు చేసిన ఉదంతమును ఆమోదించును. ఏది ఏమియినప్పటికి, అటువంటి రుజువును దాఖలు చేయవలసిన సమయం గురించి నిర్దిష్ట ప్రస్తావన లేదని హైకోర్టు స్వయంగా గుర్తించినది. దాని యొక్క సమానత్వం ఏమిటంటే, చెల్లింపు యొక్క రుజువు, ఎసెస్సి అంచనా వేసి దాఖలు చేయాల్సిన అవసరం అప్పీలు " యోగ్యతపై ప్రవేశం లేదా పరిశీలనల కోసం మొదటి తేది నాటికి ఉన్నది. అప్పీల్ చేసే హక్కు పార్టీలు అంతర్లీనంగా లేదని, వాదించడానికి, అప్పీలుదారు నివేదించిన రెండు నిర్ణయాలపై కూడ ఆధార పడ్డారు. కాని ఒకసారి అలాంటి అవకాశం ఉన్న తరువాత, రెండవ నిబంధనకు కఠినమైన వివరణ ఇవ్వడం ద్వారా దానిని తగ్గించలేము. ఏది ఏమైనప్పటికి, కేసు. " దాఖలు అమలు చేయకూడదు " అనే వ్యక్తీకరణను " పరిగణలోనికి తీసుకోకూడదు " అని చదవడం న్యాయమైన విధానం - అలాంటప్పుడు అప్పీలు యోగ్యతపై విచారణా అర్హణమైనను, మరియు చెల్లించబడిన మొత్తం అప్పీలు దాఖలు చేయుటకు నిర్దేశించబడిన వ్యవధి మించుట వలన అప్పీలుదారు / అసెస్సికి వ్యతిరేకంగా వ్యాజము నడపవీలు కానపుడు, అప్పీలేట్ అధారిటి అట్టి అప్పీలును విచారణకై స్వీకరించవలసి యుండెను.

6. మరోవైపు, ప్రతివాది - రాష్ట్రం, అంకమ్మ ట్రేడింగ్ కంపెనీ (సుప్రా) కేసు విషయంలోని స్థితి, మరియు చెప్పిన నిర్ణయంలో తీసుకున్న అభిప్రాయం, రెండవ నింబంధన యొక్క సాధ్యమైన వివరణ మాత్రమే అని అభర్థించినాడు, అందులో, రెండవ నిబంధనలో పేర్కొన్న మొత్తాని అప్పీలు దాఖలు చేయడానికి, మరియు ఆలస్యాన్ని క్షమించటానికి ఉన్న వ్యవధిలో జమ చేయకపోతే, అటువంటి అప్పీలు సంస్థా గత లోపంతో కూడున్నది మరియు ఆ లెక్కన తిరిస్కరించబడాలి అని నిబంధన యొక్క నిబంధనలో ఉన్న సారాంశము. విలీనం యొక్క సిద్ధాంతమును అములు చేయమని అప్పీలుదారు తప్పుగా సలహా ఇచ్చారని. అభ్యర్థించు చున్నాడు. ప్రతివాది-రాష్ట్రం ప్రకారం మెస్సర్స్ ఇన్నోవేటివ్ సిస్టమ్స్ (సుప్రా) మరియు ఈ కోర్టు యొక్క ఇతర నిర్ణయాలు ఒకసారి టూకీగా పరిశీలించినట్లుయితే, అది సంబంధింత కేసు యొక్క వాస్తవ పరిస్థితిలో ఇది ఆమోదించబడినది అని స్పష్టంగా సూచించను ముఖ్యముగా గమనించదగినది ఏమగా, ఈ కోర్టు పరిశీనలో

ఉన్న నిబంధలను ఈ కోర్టు పరిశీనలో వివరించి లేదు లేదా అంకమ్మ ట్రేడింగ్ కంపెనీ (సుప్రా) లో డివిజన్ బెంచ్ వివరించిన సూత్రాన్ని సృష్టంగా తారుమారు చేసినది. అయితే నిబంధను టూకీగా చదివితే అది తప్పనిసరి నిబంధన అని స్పష్టంగా తెలుపును. రెండవ ప్రోవిజోలోని నిబంధనను అనుసరించుటలో విఫలమైనచో అది అప్పిలేట్ అధారిటిని దానిని విచారణకు స్వీకరించు అధికారము తప్పనిసరి ఇంకా చెప్పాలంటే దాని యోగ్యత ఆధారంగా స్వీకరించునట్టి అధికారమును కోల్పోవునట్లు చేయగలదు. మెస్సర్స్ లక్ష్మీ రత్తన్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్ వర్సెస్ అసిస్టెంట్ కమిషనర్, వాణిజ్య పన్నులు, కాన్పూర్ మరియు ఇతరులు **(7)** కేసులో సంబంధిత చట్టంలోని సెక్షన్ 9 ని అర్థం చేసుకోవడాన్ని ఈ కోర్టు వెలువరించిన తీర్పుపై భారీగా ఆధార పడినారు. ఆ నింధన ప్రకారము, అప్పీలుదారు అంగీకరించిన పన్ను మొత్తన్ని చెల్లించి సంతృప్తికరమైన రుజువుతో పాటు దాఖలు చేయనిచో అసెస్‌మెంట్‌కు వ్యతిరేకముగా ఎట్టి అప్పీలు తీసుకోనబడదు. ఈ నిర్ణయములోని వివరణ, ప్రతివాది – రాష్ట్రం ప్రకారము, అంకమ్మ ట్రేడింగ్ కంపెనీ (సుప్రా) లో హైకోర్టు డివిజన్ చేత నిర్వహించబడిన రెండవ నిబంధన యొక్క ఇతర వివరణలను అంగీకరించదు. అందులో, అప్పీలేట్ అధారిటి దాని అధికారం చట్ట బద్ధమైన కాలానికి మించి అప్పీలును అంగీకరించే అధికారం ఉపయోగించ జాలదు, ఎందుకనగా ప్రి-డిపాజిట్ అనేది అవసరం. కనుక, అప్పీలు దాఖలు చేయడానికి పరిమితి యొక్క గరిష్ట వ్యవధిలో ప్రి-డిపాజిట్ అవసరం, దాఖలు చేయడంలో ఆలస్యాన్ని .

---

7 (1968) 1 ఎస్ సిఆర్ 505

క్షమించడం కోసం అదే, సంబంధిత నిబంధన యొక్క రెండవ నిబంధనపై ఆధారపడి ఉన్నది. నారాయణ్ చంద్రఘూష్ వర్సెస్. యుకో బ్యాంక్ మరియు ఇతరుల (8) కేసులోని తీర్పుపై కూడ ఆధారం ఉంచబడినది, ఇది ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీల వడ్డీ చట్టం, 2002 యొక్క సెక్షన్ 18 యొక్క ఉద్దేశ్యాన్ని వివరించడానికి ఒక సందర్భము కలిగి ఉన్నది. దీనిలో, షరతును పూర్వం నిర్దేశించినట్లుగా నెరవేరకచకపోతే, చట్టం యొక్క సెక్షన్ 18 క్రింద అప్పీలును స్వీకరించడానికి, పూర్తి అధికారం ఉన్నది అని కోర్టు గుర్తించినది. ప్రతివాది రాష్ట్రం యొక్క వాదన ఏనమగా, అప్పీల్ యొక్క తిరస్కరణకు ముందు అసెస్సీ (సంబంధింత నిబంధన యొక్క నిబంధన ప్రకారం ముందుస్తు షరతును పాటించక పోవడం కోసం) డిపాజిట్ చేసినను, అసెస్సికి అది ఉపయోగ పడదు.

7. మేము ఇరుపార్టీల న్యాయవాదుల వాదన విన్నాము. ముందుగా, ఏపి జిఎస్టి చట్టం 1957 మరియు ఏపి వ్యాట్ చట్టం, 2005 యొక్క సంబంధిత నిబంధనలను పునరుత్పత్తి చేయడం సముచితమని, మేము భావించు చున్నాము.

---

8 (2011) 4 ఎస్ సిసి 548.

తెలంగాణా రాష్ట్రంలో కూడ దాదాపు ఒకే విధము పోలిన నిబంధనల చట్టము ఉన్నది.

ఏపి జిఎస్‌టి చట్టం, 1957 లోని సెక్షన్ 19 మరియు 21 మరియు ఏపి వ్యాట్ చట్టం 2005లోని సెక్షన్ 31 మరియు 33 ఈ విధంగా యున్నది.

ఏపి జిఎస్‌టి చట్టం 1957	ఏపి వ్యాట్ చట్టం 2005
సెక్షన్ 19, అప్పీల్స్ :- సెక్షన్ 14లోని సబ్ సెక్షన్ (4ఈ) క్రింద డిప్యూటీ కమిషనర్ లేదా అదనపు కమిషనర్ లేదా అదనపు కమిషనర్ చేత జారీ చేయడిన లేదా కోనసాగిన ఉత్తర్వు మినహా ఏదైనా అధారిటి ద్వారా ఆమోదించడిన లేదా ఏదైనా అధారిటి ద్వారా నమోదు చేయబడినచో, ఏదైనా డీలర్ అతని పై ఆర్డర్ లేదా చర్య అందచేసిన తేది నుండి ముప్పై రోజుల లోపు సూచించిన అధారిటికి అప్పీలు చేయవలెను. అయితే ఆ వ్యవధిలో అప్పీలు దాఖలు చేయలేక పోవడానికి డీలర్‌కు తగిన కారణం ఉందని అప్పిలేట్ అధారిటి సంతృప్తి చెందితే, మరో ముప్పై రోజుల వ్యవధితో సదరు అప్పీలును స్వీకరించ వచ్చును.	31. అప్పీలేట్ అధారిటీకు అప్పీలు :- (1) ఏదైనా వ్యాట్ లేదా టోట్ డీలర్ లేదా మరేదైనా డీలర్, ఏదైనా అధారిటి ద్వారా రికార్డ్ చేయబడిన ఏదైనా ఉత్తర్వులను చట్టం యొక్క నిబంధనల ప్రకారం ఆమోదించిన లేదా అదనపు కమిషనర్ లేదా జాయింట్ కమిషనర్ చేత నమోదు చేయబడిన ఉత్తర్వుల ప్రకారం లేదా డిప్యూటీ కమిషనర్, ఆర్డర్ చర్యను వ్యతిరేకించినచో, అందజేసిన తేది నుండి ముప్పది రోజుల లోపు సూచించిన అధారిటికి అప్పీలు చేయవలెను. అయితే, ఆ వ్యవధిలో అప్పీలు దాఖలు చేయ లేకపోవడానికి వ్యాట్ డీలర్ లేదా టోట్ డీలర్ లేదా మరేదైన డీలర్‌కు తగిన కారణం ఉందని అప్పిలేట్ అధారిటి సంతృప్తి చెందితే, మరో ముప్పై రోజుల వ్యవధిలో సదరు అప్పీలు ను స్వీకరించ వచ్చును.

అయితే సంబంధిత అసెస్‌మెంట్ సంత్సరానికి అప్పీలేట్ అంచనా వేసిన దానికి, అప్పీలుదారు అంగీకరించిన పన్ను వ్యత్యాసమునకు డీలర్ చెల్లించాల్సిన పన్ను చెల్లింపు రుజువును, లేదా మంజూరు అయిన వాయిదాల రుజువును, పన్నెండున్నర శాతం చెల్లించినట్లు రుజువును దాఖలు చేయకపోతే, అప్పీల్ అధారిటి ద్వారా అప్పీల్ స్వీకరించబడదు.	అయితే, సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరానికి అప్పీలేట్ అధారిటి అంచన వేసిన దానికి, అప్పీలుదారు అంగీకరించిన పన్ను వ్యత్యాసమునకు లేదా మంజూరు అయిన వాయిదాల రుజువును పన్నెండున్నర శాతం చెల్లించినట్లు రుజువు దాఖలు చేయకపోతే, అప్పీల్ అధారిటి ద్వారా అప్పీల్ స్వీకరించబడదు.
21. అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు అప్పీలు దాఖాలు చేయుట - 1) ఏదైనా డీలర్, నమోదు చేయబడిన ఉత్తర్వులను ల చర్యను వ్యతిరేకించినచో :- (ఎ) నిర్దేశించిన అధికారిటికి సెక్షన్ 19 క్రింద లేదా (బి) సెక్షన్ 14 లోని సబ్ సెక్షన్ (4 ఈ) క్రింద లేదా సెక్షన్ 20లోని సబ్ సెక్షన్ 2 కింద అదనపు కమిషనర్ లేదా జాయింట్ కమిషనర్ లేదా డిప్యూటి కమిషనర్ సుయో మోటో ఆర్డర్ లేదా చర్య. అందజేసిన తేది నుండి అరవై రోజుల లోపు అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు అప్పీల్ చేయవచ్చును.	33. అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు అప్పీలు : (1) ఏదైనా డీలర్, నమోదు చేయబడిన ఉత్తర్వులను లేదా చర్యను వ్యతిరేకించినచో : - (ఎ) నిర్దేశించబడిన అధారిటికి సెక్షన్ 31 క్రింద లేదా (బి) సెక్షన్ 21 లేదా 32 లేదా 38 క్రింద అదనపు కమిషనర్, లేదా జాయింట్ కమిషనర్ లేదా డిప్యూటి కమిషనర్ ద్వారా, లేదా ఆర్డర్ లేదా చర్యను అప్పీల్ దారునికి అందచేసి ఆరవై రోజులలో అప్పీలేట్ ట్రిబ్యునల్ కు చేసుకొన వచ్చును.
(2) అప్పీలేట్ ట్రిబ్యునల్ ఉప - సెక్షన్ 1లో పేర్కొన్న అరవై రోజుల వ్యవధి తరువాత, ఆ కాలంలో అప్పీల్ దాఖలు చేయ లేకపోవడానికి డీలర్‌కు తగిన కారణం ఉన్నదని సంతృప్తి చెందితే, మరో అరవై రోజుల వ్యవధిలో అప్పీలును అంగీకరించ వచ్చును.	

అయితే సెక్షన్ 19 క్రింద అప్పీలేట్ డిప్యూటీ కమిషనర్ ఆదేశించిన పన్నులోని యాభై శాతం చెల్లించినట్లు సంతృప్తికరమైన రుజువుతో పాటు దాఖలు చేస్తే తప్ప, సెక్షన్ 19 క్రింద జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఎటువంటి అప్పీల్ ఉపసెక్షన్ 1 లేదా ఉప-సెక్షన్ 2 క్రింద అనుమతించబడదు. అయితే, ఇంకా సెక్షన్ 20లో ఉపసెక్షన్ 2 క్రింద రివిజనల్ ఆధారిటి ఆదేశించిన పన్ను, మరియు అప్పీలుదారు అంగీకరించిన పన్ను యొక్క వ్యత్యసంలో ఇరవై ఐదు శాతం పన్ను, చెల్లించాల్సిన లేదా చెల్లించాల్సిన వాయిదాలతో ఏదైతే అది. చెల్లించినట్లు సంతృప్తి కరమైన రుజువుతో పాటు దాఖలు చేయకపోతే అప్పీలు స్వీకరించబడదు.	(2) అప్పీలేట్ ట్రిబ్యునల్ ఉపసెక్షన్ (1)లో పేర్కొన్న అరవై రోజుల వ్యవధి తరువాత, ఆ కాలంలో అప్పీల్ దాఖలు చేయక పోవడానికి డీలర్‌కు తగిన కారణం ఉన్నదని సంతృప్తి చెందితే, మరో అరవై రోజుల వ్యవధిలో అప్పీలు అంగీకరించ వచ్చును. అయితే, సెక్షన్ 31 క్రింద ఆదేశించిన పన్నులో యాభైశాతం పన్ను చెల్లించినట్లు సంతృప్తికరమైన రుజువుతో దాఖలు చేస్తే తప్ప సెక్షన్ 31 క్రింద జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఎటువంటి అప్పీల్ ఉపసెక్షన్ (1) లేదా ఉపసెక్షన్ (2) కింద స్వీకరించబడదు.

8. ఈ నిబంధనలను అంకమ్మ ట్రేడింగ్ కంపెనీ (సూప) కేసులో ఉన్నత న్యాయస్థానము వారి ద్విసభ్య ధర్మాసనం వివరించినది. ముఖ్యముగా మేము అట్టి చట్టములోని రెండవ నిబంధనలో గల విభాగము 19 మరియు 31 పైననూ, అటులనే, మొదటి నిబంధనలో గల విభాము 21 (2) మరియు విభాగము 33 (2) పైననూ దృష్టి నిలిపితిమి. పరిశీలనలో గల అట్టి విభాగమును పూర్తిగా చదివిన మీదట, మొదటి నిబంధనలో గల పరిశీలనలో గల విభాగము 19 మరియు 31 – ఆయా కేసులను బట్టి అప్పీలును దాఖలు చేయుటకు గల నిర్ణీతమైన కాలవ్యవధిని తెలుపు చున్నది. మరియు అట్టి అప్పీలును దాఖలు చేయుటలో జరిగిన జాప్యమును మాఫీ చేయుటకును అత్యధిక కాలవ్యవధిని నిర్దేశించుటకును అప్పిలేట్ అధారిటికి విశేష అధికారము కలదు. వాస్తవానికి రెండవ నిబంధన ఆ విభాగములోనిదే, అయిననూ, అది స్వచ్ఛంధ నిబంధన. ఒక విధముగా అప్పీలు దాఖలు చేయు విషయములో ఫిర్యాది పన్ను బకాయి చెల్లింపుల రుజువును, జత చేయవలెనని శాసనము విధించు పరస్పరమైన ప్రత్యేక షరతు. దాఖలైన అప్పీలును స్వీకరించు వరకు లేక అప్పీలు దాఖలు చేయుటలో జరిగిన జాప్యమును మొదటిసారిగా అప్పిలేట్ అధారిటీ మాఫీ చేయు పర్యంతము, ఆయా కేసులను బట్టి, ఫిర్యాది అట్టి బాధ్యతను విస్మరించ వచ్చని మా అభిప్రాయము. మేము కూడ ఇదే అభిప్రాయమును కలిగియున్నాము. ఉన్నత న్యాయస్థానము కూడా న్యాయ బద్ధముగా గ్రహించిన విషయమేమింటంటే, అట్టి నిబంధనలో పన్ను బకాయిల చెల్లింపునకు ఎలాంటి ప్రత్యేకమైన కాలవ్యవధిని గూర్చి పేర్కొనలేదు. అంతేకాక, పన్ను బకాయిల చెల్లింపును అప్పీలు దాఖలు చేయునపుడు గాని కోర్టులో ప్రవేశ పెట్టునపుడు గాని ఎంత కాలవ్యవధిలో చేయవలెనో తెలుపలేదు. ఆ విధముగా కాలవ్యవధిని స్పష్టముగా తెలుపనందున పన్ను చెల్లింపు దారుడు అప్పీలును చట్టరీత్యా దాఖలు చేయవలసిన వ్యవధిలోనే దాఖలు చేయవచ్చును. దాని తర్వాత నిర్దిష్టమైన పన్ను బకాయిలను చెల్లించ వచ్చును. కానీ, అప్పీలేట్ అధారిటీ మొట్ట మొదటిసారిగా అప్పీలును విచాణకు స్వీకరించుటకు ముందుగా లేక అప్పీలు దాఖలు చేయుటలో గల జాప్యమును మాఫీ చేయుటకు ముందుగా ఆయా సందర్భమును బట్టి, అట్టి బకాయిలను చెల్లించవలెను. లేక అప్పీలును కేసులోని అర్హతను బట్టి విచారణకు స్వీకరించుటకు ముందుగా, ఆయా కేసులను బట్టి, పన్ను బకాయిలను చెల్లించవలెను. వెంటనే అట్టి పన్ను బకాయిలు చెల్లించిన రుజువుగా రశీదును దాఖలు చేయవలెను. అలా చేయని పక్షములో అట్టి అప్పీలును ఆ కారణముచే త్రోసిపుచ్చుట తప్ప అప్పీలేట్ అధారిటికి గత్యంతరము లేదు. అప్పీలేట్ అధారిటికి నిర్దిష్టమైన పన్ను బకాయిలను చెల్లించుటకు కాలవ్యవధిని పొడిగించుటకు అధికారము లేదు.

9. కఠినమైన కోణములో పరిశీలించి చూచినపుడు అప్పీలు దాఖలు చేయు దశలో గాని, కోర్టులో ప్రవేశ పెట్టు దశలో గాని, ముందుగా పన్ను బకాయిలు చెల్లించాలని గాని, అట్టి నిబంధనలో ఎలాంటి షరతు లేదు. కాని, నిబంధనలో గడువు లోపల బకాయి చెల్లించుట మొదటి ఆవశ్యకత లేక (సైని క్యో నాన్) అప్పీలును కేసులోని అర్హతను బట్టి పరిశీలించుట లేక దాఖలు చేయుటలో గల జాప్యమును మాఫీ చేయుట ఆయా కేసులను బట్టి జరుగును. ఒక వేళ మేము కూడా అదే అభిప్రాయమును వ్యక్తపరిస్తే, అప్పీలును స్వీకరించుటను అర్హతను బట్టి పరిశీలించుటను నిరోధించు సంకెలను అప్పీలేట్ అధారిటి పై విధించినట్లగును. అప్పీలును మొదటిసారి స్వీకరించి, కేసులోని అర్హతను పరిశీలించుట లేక దాఖలు చేయుటలో గల జాప్యమును మాఫీ చేయుట ఆయా సందర్భమును బట్టి చేయుట కంటే, అప్పీలేట్ అధారిటీ కార్యాలయములో అప్పీలును దాఖలు చేయుట, అప్పీలును ప్రవేశ పెట్టుట అనునవి స్వతంత్రముగా జరుగు సంఘటన అని బాగుగా తెలిసిన విషయము. వేరే విధముగా, చెప్పబడిన నిబంధనను విశదీకరించుటకు హేతువు లేదు. అలా చేసినచో, దానిని తిరిగి లిఖించుటను, దానిలో నిబిడీకృతమైన చట్టబద్ధమైన ఉద్దేశమునకు హాని కలుగుటకు దోహదముగును. కావున, మేము ఈ కోర్టులో మెస్సర్స్ ఇన్నోవేటివ్స్ సిస్టమ్స్ (సూప్ర) లోనూ, ఆ కేసు ననుసరించి జారీ చేసిన తీర్పుల వలన, పన్ను చెల్లింపుదారుని అప్పీలును అతనికి అనుకూలముగా తీర్మానించదల చితిమి. మరియు కక్షిదారులు తిరిగి అప్పిలేట్ అధారిటి ఎదుట హాజరు కావలెనని, అప్పిలేట్ అధారిటి ఈ అప్పీలును అర్హత అనుసరించి స్వీకరించి, పరిశీలించ వలెనని కోరుచున్నాము.

10. ఈ కోర్టు అంకమ్మ ట్రేడింగ్ కంపెనీ (సూప్ర) కేసులోని తీర్పు సరియైనదేనని గ్రహించినది. దానిలో అట్టి తీర్పును అదే ఉన్నత న్యాయస్థానము వారి సమాన స్థాయి ధర్మాసనము వారు ఇచ్చిన తీర్పు (అంకమ్మ ట్రేడింగ్ కంపెనీ (సూప్ర) కేసుతో సహా) పై ఆధారపడి సవాలు చేసిరి. అదే విషయము ఈ కోర్టువారు నమోదు చేసిరి. ఆ కోణములో, అంకమ్మ ట్రేడింగు కంపెనీ (సూప్ర) కేసులో విశదపర్చిన చట్టపరమైన స్థాయిని ఈ కోర్టు పరోక్షముగా త్రోసి పుచ్చినది. కానీ, ఆ తీర్పు త్రోసి పుచ్చినట్లుగా ప్రకటించుట గాని, ప్రత్యక్షముగా గాని ఈ కోర్టు పేర్కొనలేదు.

11. ప్రతివాది తన వాదనను కొనసాగించుచూ, మెస్సర్స్ ఇన్నోవేటివ్స్ సిస్టమ్స్ (సూప్ర) కేసులోని తీర్పులో ఎటువంటి నిర్దిష్టమైన నిబంధనను పేర్కొన లేదనియు మరియు ఉన్నత న్యాయస్థానము వారి ద్విసభ్య ధర్మాసనము వారు అంకమ్మ ట్రేడింగ్ కంపెనీ (సూప్ర)లో జారీ చేసిన తీర్పును త్రిప్పి కొట్టినట్లుగా ప్రకటించ లేదని చెప్పెను. అందు మూలముగా, దానిని పూర్వపు ప్రమాణముగా ఈ కేసులో తీసికొనలేము. మీ వినతిని మేము అంగీకరిచలేము. వాస్తవానికి మెస్సర్స్ ఇన్నోవేటివ్స్ సిస్టమ్స్ (సూప్ర) కేసులో జారీ చేసినది సంక్షిప్తమైన తీర్పు ఏమైననూ, ఆ తీర్పు ఎలాంటి తేడాను కలిగించదు. ఏలయనా, ఒకసారి స్పెషల్ లీవ్ పిటిషన్‌ను మంజూరు చేస్తే, ఈ కోర్టు యొక్క అప్పిలేట్ అధికార పరిధి తలుపులు తెరిచి ఉంచును. దాని ఫలితముగా, వివాదాంశమైన తీర్పుకు వ్యతిరేకముగా అత్యున్నత న్యాయస్థానములో దాఖలైన కేసు అప్పీలు అగును. దాని తరువాత ఎలాంటి ఉత్తర్వులు ఆ కేసులో జారీ చేసినా అవి అప్పిలేట్ ఉత్తర్వులుగా మారును. అట్టి ఉత్తర్వులు వ్యతిరేకమైననూ, సవరణతో కూడిన వైననూ, లేక క్రింది కోర్టులో ఇచ్చిన ఉత్తర్వులను స్థిర పరచిననూ, అది ప్రకటిత ఉత్తర్వులైననూ, అప్రకటిత ఉత్తర్వులైననూ, విలీన, సిద్ధాంతము అమలు జరుగును. చట్ట బద్ధమైన స్థితి గూర్చి కున్‌హాయమ్మద్ (సూప్ర) కేసులో తిరిగి చెప్పబడినది. అందు మూలముగా, మెస్సర్స్ ఇన్నోవేటివ్స్ సిస్టమ్స్ (సూప్ర) కేసులోనూ, ఆ కేసును అనుసరించుచూ మిగిలిన కేసులలోనూ ఈ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ఉటంకించుచూ, ప్రతివాది – స్టేట్ చేసిన వాదనను మేము నిరాకరించవలెను. ఎందుకనగా ఆ కేసులలోని తీర్పులను నిబద్ధమైన ప్రమాణముగా మేము తీసుకొన లేము.

12. దానికి తోడు, ఫిర్యాది – పన్ను చెల్లింపుదారుడు ఈ కోర్టు రంజిత్ ఇంపెక్సు (సూప్ర). కేసులో జారీ చేసిన తీర్పుపై సముచితముగానే ఆధారపడెను. ఆ కేసులో దాదాపు అదే కాలవ్యవధిని విభాగము 51, తమిళనాడు వ్యాట్ చట్టము, 2006 లో ఈ కోర్టు పరిగణించెను. రెండవ నిబంధనలో ఏ అప్పీలు కూడా అనుమతించబడదని రూఢిగా పేర్కొనిరి. పరిశీలనలో గల నిబంధనలలో వాడిన భాష వేరుగానే ఉన్నది. అనగా అప్పీలు అలా దాఖలు చేయబడినది " స్వీకరించబడదు " అని పేర్కొనెను. మొదటి నిబంధన, అప్పీలు దాఖలు చేయుటలో జరిగిన అత్యధిక జాప్యమును అప్పిలేట్ అధారిటీ మాఫీ చేయుటకు సంబంధించినదనియు, మరియు 'అప్పీలును స్వీకరించుట' గూర్చినదనియు మాకు తెలియును. అట్టి భావ ప్రకటన " స్వీకరించు " అనునది అప్పీలేట్

అధారిటీ కార్యాలయములో అప్పీలును దాఖలు చేయుట, కేసును తయారు చేయుట, కోర్టులో ప్రవేశ పెట్టుట అను అర్థమిచ్చు పదములుగా చదవవలెను. రెండవ నిబంధనలో పేర్కొన్న స్వీకరించుట' అను పదము 'అనుమతించుట' అను పదమునకు పూర్తిగా పోలియుండనందున "స్వీకరించుట" పదమును కుదించవలెను. పరిశీలనలో గల నిబంధనలు ఎలాంటి సందేహమును కలిగించనందున, ఈ అభిప్రాయము వైపు మొగ్గుచూపు చున్నాము. కాబట్టి ఆయా కేసులను బట్టి, అనగా, అప్పీలును స్వీకరించుట, మొదటిసారి అనుమతించుట, కేసు యొక్క అర్హతను బట్టి పరిశీలించుట లేక దాఖలు చేయుటలో గల జాప్యమును మాఫీ చేయుట అనునవి వాటి సందర్భములకు ఆపాదించవలెను. పైన పేర్కొన్న విషయములు జరగక మునుపే, అప్పీలు దాఖలు చేయు సందర్భముగా ఫిర్యాది పన్ను బకాయిలను చెల్లించవచ్చును. మరియు అట్టి బకాయిల చెల్లింపు రశీదును రుజువుగా అప్పీలేట్ అధారిటి కార్యాలయములో దాఖలు చేయవచ్చును.

13. ఈ విషయము రంజిత్ ఇంపెక్స్ (సూప) కేసులో ఈ కోర్టువారిచ్చిన వివరణ వలన తిరిగి అమలు చేయబడినది. అదే అభిప్రాయము మద్రాసు ఉన్నత న్యాయస్థానము ద్విసభ ధర్మాసము వెల్లడి చేసెను. ఎట్లనగా, పన్ను చెల్లింపుల రుజువును కోర్టువారు అప్పీలును పరిశీలించు సమయములో దాఖలు చేయవలెను. కానీ అప్పీలును దాఖలు చేయు సమయమలోనూ అప్పీలును కోర్టు ఎదుట ప్రవేశ పెట్టు సమయములోనూ పన్ను చెల్లింపుల రుజువును దాఖలు చేయనవసరము లేదని అభిప్రాయపడిరి. అట్టి అభిప్రాయమును మేము సమర్థించు చున్నాము.

14. మెస్సర్స్ లక్ష్మిరత్తన్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్ (సూప్ర) కేసులో మేము చేసిన నిర్ణయము పై ప్రతివాది స్టేట్ పూర్తిగా ఆధారపడెను. అయినను అది మా అభిప్రాయమునకు వ్యతిరేకముగా ఎలాంటి ప్రభావమును చూపలేదు. అట్టి నిబంధనలోని ముఖ్యుద్దేశము ఏమనగా : ఒక వేళ అట్టి నిబంధనలో పేర్కొన్న నిర్ణీతమైన పన్ను బకాయి చెల్లింపుల రుజువును అప్పీలు మొదటిసారి పరిశీలనకు వచ్చినపుడే ఫిర్యాది దాఖలు చేసినట్లయితే, అప్పిలేట్ అధారిటి అప్పీలును పరిశీలించి స్వీకరించి, కేసులోని అర్హతను, బట్టి విచారణ చేపట్ట వచ్చును. లేక అప్పీలును దాఖలు చేయుటలో జరిగిన జాప్యమును మాఫీ చేయవచ్చును. ఆయా కేసుల సందర్భాను సారముగా చేయవచ్చును. అదే విధముగా నారాయణ చంద్రఘోష్ (సూప్ర) కేసు ప్రతివాదికి

ఉపయోగపడదు. ఎందుకంటే, విధించబడిన షరతులను, నిర్ణీత కాలవ్యవధిని నెరవేర్చని పక్షములో సెక్షన్18 ప్రకారం మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ మరియు ఎన్‌పోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటి చట్టం, 2002 క్రింద అప్పీలు స్వీకరణకు ఖచ్చితమైన అవరోధము ఏర్పడునని ఈ కోర్టువారి అభిప్రాయము. కొంత వరకూ, పరిశీలనో ఉన్న రెండవ నిబంధన ప్రకారము, తెలుపబడిన విధముగా, అప్పీలు దాఖలు చేయు సమముములో గాని, ప్రవేశ పెట్టు సమయములో గాని పన్ను బకాయిల చెల్లింపు అవసరము రాదు. కానీ, అప్పిలేట్ అధారిటీ వారి ఎదుట మొదటిసారి అప్పీలు విచారణకు వచ్చునపుడు మాత్రము అట్టి చెల్లింపుల రుజువును తప్పని సరిగా దాఖలు చేయవలెను. అట్లు చేయనిచో, అప్పిలేట్ అధారిటీ, తన అధికార పరిధి, అనుసరించి విధి నిర్వహణకు కట్టుబడి, అప్పీలులోని అర్హతను పరిశీలించకయే, అప్పీలును త్రోసిపుచ్చును. మరియు అప్పీలను ప్రవేశపెట్టుటలోనే దోషముందని ఆదిలోనే కొట్టివేయును.

15. మాకున్న అభిప్రాయమును బట్టి, మా యొక్క తుది నిర్ణయమును బట్టి, కక్షిదారులు ఆధారపడిన తక్కిన ప్రచురిత తీర్పులను గానీ, వారి మిగిలిన వాదనలు గానీ, పరిశీలించుట పూర్తిగా అనవసరము.

16. ఫిర్యాది – పన్ను చెల్లింపుదారుడు పరిశీలనలో గల అప్పీళ్ళ నిజస్థితికి మరలుకొని, నిర్ణయించిన పన్ను బకాయిలను వారు వేసిన అప్పీలు తారీఖుకు ముందుగానే, మరియు మొదటిసారి అప్పీలును అర్హతను బట్టి స్వీకరించు సమయమునకు ముందుగానే చెల్లించిరి. అట్టి సందర్భములో అప్పీలును ప్రవేశ పెట్టుటలోనే దోషముందనే కారణముతో అప్పీలును నిరాకరించుటకు చెప్పబడిన నిబంధన అక్కరకు రాదు. ఇట్టి పరిశీలన దృష్ట్యా, ఈ అప్పీళ్ళన్నియు తప్పకా విజయము పొందవలెను.

17. చివరగా, మేమిచ్చిన వివరణను కొంతమంది అనైతిక కక్షిదారుడు / (పన్ను చెల్లింపుదారుడు) తనకు అనుకూలముగా తీసికొని, కాలవ్యవధి లోపల అప్పీలును దాఖలు చేసి, దానిలో దోషమును అప్పిలేట్ అధారిటీ గమనించదని అనుకొనుట సహజమని మేము గ్రహించితిమి. అట్టి మోసమును రూపుమాపుటకు మేము అప్పీలేట్ అధారిటీ వారికి ఆదేశము లిచ్చెదము. ఏమనగా, అప్పీలేట్ అధారిటీ వారు వారి వద్ద దాఖలైన ప్రతీ ఒక్క అప్పీలును పరిశీలించి, దాని అర్హతపై స్వీకరించవలెను. మరియు మొదటిసారి అప్పీలును అప్పీలేట్

అధారిటీ కార్యాలయము దాఖలు చేయుటలో, ప్రవేశపెట్టులో 30 రోజుల జాప్యము మీరకుండా ఉంటే, అట్టి జాప్యమును అప్పీలేట్ అధారిటీ మాఫీ చేయవలెను. సంబంధిత అధికారులందరూ ఈ ఆదేశములు జాగ్రత్తగా అమలు చేయవలెను. దీనిలో ఎట్టి మినహాయింపు లేదు. ఆర్థికశాఖ వారి ఆశయాలను కాపాడుటకు అదొక్కటే మార్గము. అదే సమయములో నిర్ణీతమైన పన్ను బకాయిల చెల్లింపు గూర్చి నిబంధనలో పొందుపర్చిన ఉద్దేశమును సమర్థవంతముగా అమలు చేయవలెను.

18. ఫలితముగా, ఉన్నత న్యాయస్థానము వారి తీర్పు రద్దు చేయబడినది. దాని బదులుగా, అప్పిలేట్ అధారిటీ వారి ఉత్తర్వులు త్రోసిపుచ్చి, రిట్ పిటిషన్స్‌లో అనుకూలమైన తీర్పు ఇవ్వబడినది. మరియు ఈ కోర్టువారు పరిశీలనలో గల నిబంధనలలో గల నిబంధన ప్రకారము సంబంధిత అప్పీల్సు లేవనెడి కారణముతో అప్పిలేట్ అధారిటీ వారిచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి దాని సంబంధిత అప్పీల్సు అప్పిలేట్ అధారిటీ కార్యాలయమునకు తిరిగి పంపడమైనది. అట్టి కేసులు చట్టరీత్యా పరిశీలించవలసినది. ఉత్తర్వుల కొరకు వేచి ఉన్న అన్ని పిటిషన్లు పరిష్కరించబడినవి. కోర్టు ఖర్చుల గూర్చి ఎలాంటి ఉత్తర్వులు లేవు.

<u>సివిల్ అప్పీల్ నెంబర్లు 4098 / 2016 మరియు 4099 / 2016.</u>

19. ఈ అప్పీళ్ళను ఆదేరకమైన దానితో సంబంధమున్న సివిల్ అప్పీల్ నెం. 7574 / 2014 తో విచారించబడినది. ఈ అప్పీళ్ళ సమూహంలో వాస్తవానికి అప్పీలుదారు / అసెస్సీవారు దాఖలు చేసిన అప్పీల్‌ను, అప్పీలేట్ అధారిటి తిరస్కరించిన తరువాత, సదరు మొత్తాన్ని జమచేయడం జరిగినది. ఆ కోణంలో, అప్పీలు / అసెస్సీదారుడు పన్ను బకాయిలు చెల్లించినట్లు రుజువు ఇవ్వడంలో విఫలము చెందినాడు, దీనికి సంబంధించి అప్పీల్‌ను, అప్పిలేట్ అధారిటి ముందు వారి అప్పీల్ ప్రవేశానికి పరిగణలోనికి తీసుకొన్నపుడు అప్పీలు ప్రాధాన్యత ఇవ్వబడెను. మేము సివిల్ అప్పీల్ నెం. 7574 / 2014 లో ప్రవేశము / లేదా అప్పీలు దాఖలు చేయడంలో ఆలస్యం క్షమించుటం కోసం అప్పీల్ మొదట దాని తేదికి ముందే ఆ మొత్తాన్ని జమ చేయడం అసెస్సీకి తెరచి

ఉందని భావించినాము. తత్ఫలితంగా, అప్పీల్ తిరస్కరించిన తరువాత చేసిన డిపాజిట్ పరిశీలనలో ఉన్న నిబంధన యొక్క ఆదేశం ప్రకారం అప్పీలుదారు / అసెస్సికి ప్రయోజనకరంగా ఉండదు.

20. పైన పేర్కొనబడిన కారణముల చేత ఈ అప్పీళ్ళు విఫలము చెందినది, కనుక కొట్టి వేయబడినవి. పెండింగ్‌లో ఉన్న అన్ని అప్లీకేషన్లు కూడ పరిష్కరించబడినవి, ఖర్చుల గురించి ఉత్తర్వులు ఏమిలేవు.

సివిల్ అప్పీల్ నెంబర్ . 8452 / 2016.

21. ఈ అప్పీలును సివిల్ అప్పీల్ నెంబర్ 7574 / 2014 లో పోలిన అప్పీల్సు విన్నాము. ప్రస్తుత అప్పీలు నందు రాష్ట్ర ప్రభుత్వము రిట్ పిటిషన్ నెం. 22337 / 2015 లో ఇచ్చిన హైకోర్టు తీర్పును సవాలు చేస్తు దాఖలు చేయబడినది. మరి ముఖ్యముగా, సెక్షన్ 33 ఆఫ్ ఏపి వ్యాట్ చట్టం 2005 నిర్దేశించిన దానిపై ప్రతివాది (రిట్ పిటిషనర్) కు కాలపరిమితి అనంతరము కూడ అపరాధము చెల్లించుటకు అనుమతి ఇచ్చి, అప్పీలేట్ అధారిటికి సూచించి సదరు అప్పీలును పరీశీలించి ఆ అప్పీలు పరిష్కరించవలసినదిగా తీర్పు చెప్పడమైనది.

22. అట్టి ఉత్తర్వులు ఇచ్చుటకు పాత్రిపదికను ప్రభుత్వము దాఖలు చేసిన అప్పీలు ద్వారా గ్రహింప వచ్చును. ఉదాహరణకు ఏపి జిఎస్‌టీ ఏక్ట్, 1957 క్రింద నమోదు కాబడి కాంట్రాక్టు చేపట్టునట్టి ప్రతివాది తగిన అధారిటీచే పన్ను మదింపు చేయబడినాడు. కాని అట్టి మదింపు వాణిజ్య పన్నుల అధికారి యొక్క 25 మార్చి, 2013 నాటి రివిజన్ ఉత్తర్వుల ద్వారా సవరించబడినది. సదరు తీర్పును వ్యతిరేకించుచు, ప్రతివాది / పన్ను చెల్లింపుదారు స్టేట్ అమ్మకపు ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబున్యల్ నందు అప్పీలు దాఖలు చేసినాడు. సదరు అప్పీలు విచారణలో ఉండగానే, ప్రతివాది, వాణిజ్య పన్నుల అధికారి ఉత్తర్వులు తేది 27, ఫిబ్రవరి 2013, మరియు 25, మార్చి 2013 ను సవాలు చేస్తు ఒక రిట్ పిటిషన్ దాఖలు చేసినాడు. అట్టి రిట్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానములో పరిష్కరించబడి, 2వ ప్రోవిషన్ క్రింద సంబంధింత టాక్స్ బకాయిలు చెల్లించుటకు ఆరు వారములు గడవు ఇచ్చి అట్టి ఆదేశములను పూర్తి గావించినచో అప్పీలేట్ అధారిటి వద్ద పెండింగ్‌లో అప్పీలు, దాని యోగ్యతను బట్టి పరిష్కరించవలెను.

23. ఈ రోజున నిర్ణయించిన ఉత్తర్వులు సివిల్ అప్పీలు నెంబర్. 7574 / 2014 ఇచ్చిన వివరణ సంబంధించి, ప్రతివాదులు దాఖలు చేసిన అప్పీల్ ఇంకా పెండింగ్‌లో ఉంటే మరియు అప్పీలేట్ అధారిటీ ఇప్పటి వరకు పరిగణలోనికి తీసుకోకపోతే, అపుడు మాత్రమే ప్రతివాది సంబంధింత రుసుము చెల్లించి, అట్టి చెల్లింపునకు సంబంధించిన నకలును అప్పిలేట్ అధారిటికి సమర్పించ వచ్చును అయితే, అప్పిలు ఇప్పటికీ మెరిట్ పై ఎడ్‌మిట్ అయినందున లేదా ఇతర కారణముచే పరిగణలోకి తీసుకొంటే మరియు ఆ రోజు నాటికి ప్రతివాది పేర్కొన్న నిబంధన ప్రకారం నిర్దేశించిన విధంగా అవసరమైన మొత్తాన్ని జమ చేయకపోతే, అది అప్పిలేట్ అధారిటీ పరిధిలో ఉంటుంది మరియు సంస్థా గత లోపం కారణంగా అప్పీలును తిరస్కరించుట దాని విధి అది అప్పిలేట్ అధారిటీ పరిగణలోనికి తీసుకోవలసిన విషయము. ఈ పరిశీలనతో, రాష్ట్రం దాఖలు చేసిన అప్పీలులో ఇంకా ఏమి చెప్పనవసరం లేదు.

24. పైన వివరించినట్లుగా ఈ అప్పీలు పరిష్కరించబడినది. ఖర్చుల కొరకు ఉత్తర్వులు లేవు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులు కూడ పరిష్కరించబడినట్లే.

సివిల్ అప్పీలు నెంబర్ . 5343 / 2019

(ఎస్ సిపి. (సి) నెం. 19961 / 2015)

25. అనుమతి మంజూరు.

26. ఈ అప్పీలు, రిట్‌పిటిషన్ నెం. 837 / 2014 లో తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అక్టోబర్ 31, 2014 నాడు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వులకు మినహాయింపు. తద్వారా మదింపు దారుడును రెండవ ప్రతివాది / అప్పిలేట్ అధారిటీ జారీ చేసిన 31, డిసెంబర్ 2013 నాటి ఉత్తర్వులను సవాలు చేసినది తరస్కరించబడినది. ఏపి వ్యాట్ చట్టం. 2005 లోని సెక్షన్ 31 ప్రకారం అవసరమైన పన్నెండున్నర శాతం (12.5%) వివాదాస్పద పన్ను చెల్లించడంలో అప్పీలుదారుడు విఫలమయ్యాడనే ఏకైక కారణంతో అప్పీలు

కొట్టి వేయబడినది. మొదట్లో 11 జూన్, 2012లో కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఒక అసెస్‌మెంట్ ఆర్డర్‌ను జారీ చేసినారు. సదరు అసెస్‌మెంట్ ఆర్డర్‌కు వ్యతిరేకముగా అప్పీలు దారుడు 11, జూలై 2012 నాడు అప్పీలు దాఖలు చేసినాడు. అప్పీలేట్ అధారిటీ తేది 12 జూలై 2012 నాడు వారి కమ్యూనికేషన్ ద్వారా అప్పీలుదారును 1,35,00,512/- తో పాటు ప్రి - డిపాజిట్‌లోని స్వల్ప తేడాను సంస్థా గత రుసుముతో పాటు చెల్లించవలసినదిగా పిలుపు నిచ్చినది. అట్టి కమ్యూనికేషన్‌కు అప్పీలుదారు స్పందన దాఖలు చేసి, అప్పీలుదారుడి ఖాతాకు రూ ॥ 1080,01,63,420/- మొత్తం రాష్ట్రంలో అమలు చేయబడే పన్ను , చెల్లించదగిన కొనుగోళ్ళపై చెల్లించే పన్నుకు సంబంధించి మాత్రమే తలెత్తునని, వాస్తవిక అంశమును మొదటి అప్పిలేట్ అధారిటి దృష్టికి తీసుకొచ్చినను, వారు ప్రి - డిపాజిట్ మొత్తన్ని చెల్లించని కారణముచే సదరు అప్పీలును వారి ఉత్తర్వులైన తేది 24, జులై 2012 ద్వారా తిరస్కరణగాబడినది. ఇది ఎక్స్ - పార్టీ ఉత్తర్వు .

27. అప్పీలుదారు అప్పుడు 04 / 2010 నుండి 06 / 2011 వరకు చెల్లించాల్సిన పన్నులకు సంబంధించి అవసరమైన సర్దుబాట్లు చేయడాన్ని, పన్ను క్రెడిట్ సర్టిఫికేట్ ఇవ్వమని అసెస్సింగ్ అధారిటీకి నివేదన ఇచ్చినాడు, మరియు 2011 అక్టోబర్ 18 నాటి ట్రిబ్యునల్ యొక్క ఉత్తర్వులను ఎత్తి చూపారు. ఇది చాలా కాలం క్రితం కమ్యూనికేట్ చేయడినది కాని ఇప్పుటి వరకు అమలు చేయబడలేదు, అందువలన, అప్పీలుదారు 15, సెప్టెంబర్, 2012 న అసెస్సింగ్ అధారిటీకి కొత్త నివేదన సమర్పించినారు. చివరికి, వాణిజ్య పన్ను అధికారి అక్టోబర్ 12, 2012 న అప్పీలుదారుకు ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ రూ ॥ 92,01,606/- ఉందని ధృవీకరిస్తు, అట్టి దానిని నగదు రూపంలో తిరిగి చెల్లించడానికి లేదా సర్దుబాటు చేయడానికి అర్హులు అని తెల్పుతు ఒక ధృవీకరణ పత్రాన్ని జారీ చేసినారు 13 అక్టోబర్, 2012న, వాణిజ్య పన్ను అధికారి, అప్పీలుదారుకు రూ॥ 66,46,284 సర్దుబాటు లేదా వాపసు కోసం, అదనపు పన్ను క్రెడిట్ ఉందని నిర్ధారించుచు ఉత్తర్వులు జారీ చేసినారు.

28. వివాదములోని పన్ను చెల్లింపు జరపనందున అప్పీలును తిరస్కరించు, అప్పీలేట్ డెప్యూటీ కమిషనర్ గారి ఉత్తర్వులు తేది 24 జూలై 2012, సవాలు చేస్తు అప్పిల్‌దారు అమ్మకపు పన్నుల అప్పీలేట్ ట్రిబ్యునల్ నందు రెండవ అప్పీల్ వేసినారు. సదరు అప్పీలు అనుమతించుచు, తిరస్కరణ ఉత్తర్వులను కొట్టివేయుచు, మొదట అప్పీలేట్ అధారిటిని, సదరు అప్పీలును పునరుద్ధరించి, అప్పీలేట్ వాదనలు వినవలసినదిగా ఉత్తర్వులు ఇవ్వడము అయినది. దానికి కారణము ఎక్స్ పార్టీ ఉత్తర్వులు ఇచ్చిన తేది 24, జూలై 2012 నాడు ఉత్తర్వులు ఇవ్వడమైనది.

29. రిమాండ్ చేసిన విచారణలో, అప్పీల్ దారుడు 21 జూలై 2013న మొదటి అప్పీలేట్ అధారిటీ ముందు సాక్షములను దాఖలు చేసి, సాక్షాలను పరిగణలోకి తీసుకోవాలని, మరియు అసెస్సింగ్ అధారిటీ ధృవీకరించినట్లుగా, అప్పీల్ దారుడు చెల్లించాల్సిన అదనపు చెల్లింపును సర్దుబాటు చేయాలని అభ్యర్థించారు. అందువల్ల, టాక్స్ క్రెడిట్ సర్టిఫికేట్లను అంగీకరించాలని మరియు అప్పిల్ ఫైల్ స్వీకరించాలని, మరియు దానిని, ప్రతిభ ఆధారంగా దాన్ని పరిష్కరించవలసినదిగా అప్పీలేట్ అధారిటిని అభ్యర్థించినారు. అట్టి ధృవ పత్రాలు సమర్దించినప్పటికి, అప్పీలేట్ డిప్యూటీ కమీషనర్ గారు మరోసారి 15, మే 2013 నాడు, వారి సందేశము ద్వారా ప్రి – డిపాజిట్ బకాయి మొత్తాన్ని చెల్లించాలని, అప్పిల్ దారునకు పిలుపు నిచ్చినారు. దానికి ప్రతిస్పందనగా, అప్పిలుదారు తన మునుపటి వైఖరిని పునరుద్ఘాటిస్తూ నివేదన దాఖలు చేసినారు. ఏదిఏమైనప్పుటికి, అప్పీలేట్ డిప్యూటి కమిషనర్ డిసెంబర్ 31, 2013నాడు, డిపాజిట్ మొత్తాన్ని చెల్లించనందుకు, ప్రధానంగా అంకమ్మ ట్రేడింగ్ కంపెనీలోని తీర్పు (పైన ఉదహరించిన) దాన్ని అనుసరించిన ప్రాతి పదికన తిరస్కరించినారు. చివరికి అప్పిలుదారు హైకోర్ట్ నందు రిట్ పిటిషన్ నెంబర్. 847/ 2013 దాఖలు చేసి, పైన పేర్కొన్న నిర్ణయాన్ని సవాలు చేసినారు. అంకమ్మ ట్రేడింగ్ కంపెని (సూప్ర) లో చూపిన పాత్రిపదికన ఆ రిట్ పిటిషను హైకోర్టు కొట్టి వేసినది.

30. అప్పీలుదారు యొక్క ప్రధాన వేదన ఏమనగా, రిమాండ్ తరువాత, మొదటి అప్పీలేట్ అధారిటి పన్ను క్రెడిట్ సర్టిఫికేట్‌లో పేర్కొన్న మొత్తాన్ని సర్దుబాటు చేయడానికి అర్హత ఉందని అప్పీలుదారు తీసుకున్న నిర్దిష్ట వైఖరిని పరిగణలోకి తీసుకోవడంలో విఫలమైనది. మరియు అది సర్దుబాటు చేస్తే, అప్పీలు దారుడు దీనికి అనుగుణంగా మొదటి అప్పీలేట్ అధారిటి ముందు అప్పీలుదారుడు అప్పీలు దాఖలు చేసిన మొత్తంలో పన్నెండున్నర శాతం (12.5%) డిపాజిట్ ముందస్తు షరతును పూర్తి చేసినట్లు అగును. అయినప్పటికి, ఈ అభ్యర్థనను ప్రత్యేకంగా అప్పీలేట్ అధారిటి ముందు తీసుకున్నప్పటికీ, అప్పీలేట్ అధారిటి తీర్పులో అసలు విశ్లేషించ లేదు. దానికి బదులుగా, ఇది అంకమ్మ ట్రేడింగ్ కంపెనీ (సూప్రా) లోని స్థితిపై ఆధారపడటం ద్వారా అప్పీలును కొట్టి వేసినది. అదే విధంగా అప్పీలు దారు యొక్క వాదనను హైకోర్టు రికార్డ్ చేసినను, అట్టి దానిని హైకోర్టు కూడ విశ్లేషించలేదు, మరియు ప్రి – డిపాజిట్ యొక్క షరతును పాటించడంలో అప్పిలుదారు విఫలమయ్యాడనే కారణముతో రిట్ పిటిషన్ యాంత్రికంగా తిరస్కరించినారు. హైకోర్టు మరియు మొదటి అప్పిలేట్ అధారిటి యొక్క ఈ ధృక్పదం, ప్రస్తుత అప్పీల్‌లో సవాలు చేయబడిన అంశము.

31. మేము ఇర్వురవర్గాల తరుపు న్యాయవాదుల వాదన విన్నాము. అంకమ్మ ట్రేడింగ్ కంపెనీ (సూప్రా)లో వివరించిన న్యాయపరమైన స్థితికి సంబంధించి, ఈ రోజు నిర్ణయించిన సివిల్ అప్పిల్ నెంబర్.7574 / 2014 లో మేము ఇప్పటికే దానికి సమాధానం ఇచ్చినాము. అనుసంధానించిబడిన అన్ని అప్పిల్స్‌తో పాటు ఆ అప్పీల్ వినబడినది. అయితే, ప్రస్తుత సందర్భంలో, తలేత్తే అదనపు విషయం ఏమనగా, ఈ అప్పీలుదారునికి అనుకూలంగా జారీ చేసిన పన్ను క్రెడిట్ సర్టిఫికెట్‌లో పేర్కొన్న మొత్తన్ని సర్దుబాటు చేయడాని అప్పీలు దారునికి అర్హత ఉందా లేదా అనేది. నిజానికి మొదటి అప్పీలేట్ అధారిటీ ముందు అప్పీలుదారు ఆ అభ్యర్థనను ప్రత్యేకంగా తీసుకొన్నాడు. ఏది ఏమైన, ఇంతకు ముందు చెప్పినట్లుగా, మొదటి అప్పీలేట్ అధారిటి ఆ అంశాన్ని విశ్లేషిచడంలో, మేము ఏదైతే అనుకున్నామో దాన్ని చేయుటలో విఫలమైనది. ఇతరత్ర రెండవ అప్పీలేట్ అధారిటి అమోదించిన మునుపటి ఆర్డర్ పరంగా కూడ చేయాలని భావించినాము. అంతేకాకుండా, అప్పీలుదారు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లో హైకోర్టు ముందు ఈ ఫిర్యాదును ప్రత్యేకంగా చేశారు అని హైకోర్టు తీర్పు ద్వారా గమనించ వచ్చును. అప్పీలు దారుడి వాదనను రికార్డు చేసిన తీర్పులోని సంబంధిత భాగం ఇలా ఉంది.

" ..... దాని ద్వారా బాధపడి, ప్రస్తుత రిట్ ఫిటిషన్ దాఖలు చేయబడినది. గౌరవ తేజ్ ప్రకాశ్ తోష్‌న్ని వాల్ సమర్పించునది ఏమనగా మెస్సెర్ ఐడియల్ డిటోనేటర్స్ ప్రైవేట్ లిమిటేడ్ వర్సెస్ వాణిజ్య పన్నుల అధికారి కేసులో, పార్టీలకు తగిన నోటీసు ఇచ్చిన తరువాత, మునుపటి ఉత్తర్వును పునరుద్ధరించాలిని మరియు మెరిట్ ఆధారంగా పరిష్కరించమని, సుప్రీంకోర్టు అప్పీలేట్ డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించినది. ఫైటోకెమ్ ఫార్ములేషన్స్ లిమిటెడ్. వర్సెస్ వాణిజ్య పన్నుల టాక్స్ అధికారి కేసులో, పిటిషనర్ సమర్పించిన వినతిని నిర్ణయించడం వాణిజ్య పన్ను అధికారిపై ఉందని పేర్కొన్ని ఈ కోర్టు ద్విసభ్య బెంచ్ నిర్ణయించినది, మరియు, పిటిషనర్ అదనపు మొత్తానికి అర్హత కలిగి ఉంటే, అప్పుడు అతనికి ఒక సర్టిఫికేట్ ఎండార్స్‌మెంట్ జారీ చేసి పిటిషనర్‌కు ఇవ్వాలి. తద్వారా అప్పీలు దాఖాలా సమయంలో ఈ మొత్తాన్ని 12.5% ప్రి -డిపాజిట్‌లో సర్దుబాటు చేయవచ్చు : తదుపరి వాణిజ్య పన్ను అధికారి సదరు వినతిపై నిర్ణయించవలయునని ఆదేశించారు : ఒక వేళ పిటిషనర్ యొక్క వినతిని వాణిజ్య పన్ను అధికారి అంగీకరించినట్లయితే, అప్పీల్‌ను స్వీకరించ వలసినదిగా 2వ ప్రతివాదిని ఆదేశించినారు. గౌరవ న్యాయవాది ఈ విషయంలో చందర్ ప్రకాష్ గోయల్ వర్సెస్ హర్యానా రాష్ట్ర కేసులోని స్థితిపై కూడ ఆధారపడినారు ....."

32. ఏది ఏమయినప్పటికీ, అప్పిలెంట్ కోరిన ఈ నిర్దిష్ట వాదనపై హైకోర్టు కూడ ఆక్షేపించిన తమ తీర్పు నందు సమాధానం ఇవ్వలేదు. అప్పీలుదారుడు సర్దుబాటు మొత్తాన్ని సర్దుబాటు చేయడానికి అర్హుడని వాదించడం సరైనది అని, అలా చేస్తే, సదరు 31వచట్టంలోని సెక్షన్ యొక్క రెండవ నిబంధన ప్రకారం అవసరమైన విధంగా పన్నెండున్నర శాతం (12.5%) మొత్తాన్ని అప్పీలుదారు జమచేయవలసిన అవసరం ఉండదు. ఈ వాదనను వివరించిడానికి / తగ్గించడానికి అప్పీలుదారు ఈ కోర్టు నిర్ణయాలపై ఆధారపడ్డారు. ఏదేమైన, హైకోర్టు కూడ దీనిని విశ్లేషించి పరిగణించాల్సినది.

33. ఈ విషయంపై రిట్ పిటిషన్‌ను పున:పరిశీలన కోసం ఆక్షేపించబడిన తీర్పును రద్దు చేసి పార్టీలను హైకోర్టు ముందుకు పంపుట సముచితమని మేము భావించు చున్నాము. ఈ రోజున నిర్ణయించబడిన సివిల్ అప్పీల్ నెంబర్. 7574 / 2014 ను పరిగణలోనికి తీసుకోనుచు, సదరు రిట్ పిటిషన్ నెం. 837 / 2014 ను హైకోర్టు మరల విచారించి విశ్లేషణ చేసే దాని అర్హతపై నిర్ణయించవలెయును. తిప్పిపంపబడిన రిట్‌పిటిషన్‌లో, ఇరుపార్టీల వాదనలు వాటి యొక్క అర్హతను చట్ట ప్రకారంగా పరిశీలించవలసినది.

34. తదను గుణంగా, ఈ అప్పీల్ అనుమతించబడినది. 31 అక్టోబర్ 2014 లో హైకోర్టు రిట్‌పిటిషన్‌లో నెం.837/2014 లో వెలువరించిన ఉత్తర్వులు కొట్టివేస్తు, బదులుగా ఇప్పటి వరకు పరిశీలించిన వాటిని పరిగణలోనికి తీసుకొని, తాజా పరిశీలన కోసం సదరు రిట్‌పిటిషన్ హైకోర్టు ఫైలుకు పునరుద్ధరించబడినది. పార్టీలకు అందుబాటులో ఉన్న అన్ని వివాదములు తెరిచి ఉంచబడ్డాయి. పెండింగ్‌లో ఉన్న అన్ని ధరఖాస్తులు కూడ పరిష్కరించడినవి. ఖర్చులకు సంబంధించి ఉత్తర్వులు లేవు.

35. ఈ అప్పీలును అదేపోలిక గల సివిల్ అప్పీల్ నెం. 7574 / 2014 తో వినడం జరిగినది. ఇది మదింపు దారుడు ద్వారా దాఖలు చేయబడినది. ఏపివ్యాట్ చట్టం 2005 నునుసరించి సెక్షన్ 53 (3) క్రింద రూపాయలు 67,57,696 జరిమానా విధిస్తూ 2 వ ప్రతివాది 24, ఫిబ్రవరి, 2015లో ఉత్తర్వులు ద్వారా జారీ చేయబడి ఉండగ, అది పన్ను చెల్లించాల్సిన బకాయికి 100% సమానము. అప్పీలు దారుడు 4, ఏప్రిల్ 2015 నాడు 1వ ప్రతివాది ఇచ్చిన సర్టిఫికేట్ పై ఆధారపడి, తనకు రూ ॥ 10,63,683/- లు క్రెడిట్ మే, 2014 నాటికి జమ క్రింద అందుబాటులో ఉందని తెలుపుతూ ప్రమాణ పూర్వకముగా తెల్పినాడు. అదనపు పన్ను మరియు జరిమానా విధించి ఏప్రిల్, 2015 లో ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకము అప్పీలు దాఖలు చేసి ప్రత్యేకంగా అభ్యర్థించునది ఏమనగా, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మరియు ఇతర లాలాదేవీల మధ్య వ్యత్యాసాలు ఖాతా పుస్తకాలలో నమోదు చేయబడినది అనియు, తస్సమానమైన ఏపివ్యాట్ ట్యాక్స్ క్రింద దాఖలు చేయబడినవి అయినను, తప్పుగా అనుమతించబడలేదు. అప్పీలు దారుడు అఫిడేవిట్ దాఖలు చేసి, తనకు రూ ॥ 10,63,683 /- ట్యాక్స్ క్రెడిట్ అందుబాటులో ఉందని మే, 2014 కోసం నెలవారి రాబడిని చూపి, సదరు క్రెడిట్‌ను ఇతర పన్నులకు సర్దుబాటు చేయనందున, సదరు క్రెడిట్ ను వివాదాస్పద పన్ను మరియు జరిమానా పన్నెండున్న శాతం (12.5%) పన్నును, రూ ॥ 67,57,696/- లో రూ ॥ 8,44,712 సర్దుబాటు చేయమని ప్రార్థించినాడు, అప్పీలు దారు తీసుకున్న ఈ నిర్దిష్ట వైఖరినీ ఉన్నప్పటికి, అప్పీలు దారు దాఖలు చేసిన అప్పీళ్లు సెక్షన్ 31కి అనుగుణంగా లేవని పేర్కొంటు, దానికి రుజువు కావాలి అని, 3వ ప్రతివాది నోటీసులు జారీ చేసినాడు. వివాదస్పద పన్ను మరియు జరిమానాలో పన్నెండున్న శాతం (12.5%) చెల్లించినట్లు రుజువును సమర్పించడంలో అప్పీలుదారు విఫలమయ్యాడు అని, 3వ ప్రతివాది జూన్ 5, 2015 న ఆ విజ్ఞప్తిని తిరస్కరించినారు.

36. అప్పీల్‌లోని వాస్తవాలను కథనం నుండి గమనించవచ్చు. అపుడు అప్పీలు దారడును పన్నెండున్నర శాతం (12.5%) వివాదాస్పద పన్నును జమ చేయాలని సూచించారు, తదనుగుణంగా అతను 30 జనవరి 2016న, మరియు 30 మార్చి 2016,న వాయిదాలలో జమచేసినాడు, అప్పీలుదారుడు రిట్ పిటిషన్ నెంబర్. 393 / 2015 ను భారత రాజ్యంగంలో ఆర్టికల్ 226 క్రింద దాఖలు చేశారు / మరియు అప్పీలేట్ అధారిటి జారీ చేసిన ఉత్తర్వులను సమర్థించుచు, వివాదాస్పద పన్ను చెల్లింపు యొక్క రుజువు దాఖలు చేయకపోవడం వల్ల సంస్థాగత లోపం కారణంగా తిరస్కరించినారు. అంకమ్మ ట్రేడింగ్ కంపనీ (సూప్రా) పై ఆధారపడిన హైకోర్టు, అప్పీలుదారు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను తిరస్కరించినది.

37. దానితో వ్యదచెంది / బాధపడి, అప్పీలుదారుడు ఈ అప్పీలును దాఖలు చేసినారు. అప్పీలేట్ అధారిటి జారీ చేసిన ఉత్తర్వులను పరిశీలించిన తరువాత, అప్పిలేట్ అధారిటి కూడ అప్పీలు దారునకు అందుబాటులో ఉన్న రూ ॥ 10,67,683/- లను మరి ఏ ఇతర పన్ను వైపు సర్దుబాటు చేయబడలేదు అని గ్రహించ వచ్చును. వివాదాస్పద పన్ను మొత్తం రూ ॥ 67,57,696/- లో పన్నెండున్నర శాతం (12.5%) రూ॥ 4,44,712/- మాత్రమే. అప్పిలేట్ అధారిటి ఇచ్చిన ఉత్తర్వులు, అప్పీలుదారునకు సందేశము ద్వారా తెల్పినవి ఈ క్రింది విధముగా ఉన్నది.

" అప్పీల్ పిటిషన్‌తో పాటు స్టే పిటిషన్ (అప్పీలు మరియు పెనాల్టీ అప్పీలు) వాపసు చేయడమైనది. ఎందుకనగా ఏపి, వ్యాట్ 2005 రెండవ నిబంధన అయిన సెక్షన్ 31 (1) రూలు 38కి అనుగుణంగా లేదు.అంతేగాక, సంబంధిత టాక్స్‌ను ఒప్పుకొన్న అప్పీలుదారు డీలర్ చెల్లించవలసిన పన్ను చెల్లింపు రుజువు లేదా మంజూరు చేసిన వాయిదాల రుజువు మరియు, 12.5% పన్ను తేడాలో చెల్లించిన రుజువును దాఖలు చేయుటలో విఫలమైతే, దాఖలు చేసిన అప్పీలును అప్పీలేట్ అధారిటి అనుమతించదు.

అంతేగాక, వారు అప్పీలు ఫీజు కోసం ఒరిజనల్ చాలాన్‌ను పూరించలేదు, మరియు అప్పీలు దాఖలు చేయుటలో ఆలస్యం అయినందుకు మెడికల్ సర్టిఫికేట్ పొందుపరిచి అప్పీలు దాఖాలు చేయలేదు.

అందువలన, పై విషయములను దృష్టిలో ఉంచుకొని, అతని రెండు అప్పీళ్లు స్వీకరణ అనుమతి విజ్ఞప్తులును తిరస్కరించబడినవి.

38. ఈ విషయమును పరిగణనలోకి తీసుకోవడంలో హైకోర్టు కూడా విఫలమైనది. అయితే, అప్పీలుదారు చేసిన నివేదన / అభ్యర్థన న్యాయమైనది మరియు అంగీకరించడానికి అర్హమైనది అయితే, పరిశీలనలో పేర్కొన్న మొత్తానికి ఎటువంటి చెల్లింపు అవసరం లేదని అప్పీలుదారు వాదించడం సరైనది అయితే, యోగ్యతపై ప్రవేశము కోసం అందులో పన్ను క్రెడిట్ ను సర్దుబాటు చేయడానికి నివేదిన అంగీకరించిన. తరువాత రూ।. 10,63,683 /- లకు డిపార్ట్‌మెంట్ అప్పీలు దారునకు ఒక సర్టిఫికేట్ / ఎండార్స్‌మెంట్ జారీ చేయవచ్చును. తద్వారా పన్నెండున్నర శాతం (12.5%) సహా నిర్దిష్ట పన్ను బకాయిల చెల్లింపునకు ఈ మొత్తము సర్దుబాటు చేయబడుతుంది. ఈ సమర్పణలో బలం ఉన్నది. ఏదేమైన, ఈ అప్పీల్ లో అప్పీలుదారు లేవనెత్తిన ఈ అభ్యర్థనను పరిశీలించే బదులు, పార్టీలను హైకోర్టు ముందుకు, వెనుకకు పంపుట సరైనదని మేము భావిస్తు, అట్టి దాని చట్టానికి అనుగుణంగా పరిశీలించవలసినది. తీర్పులో మరే ఇతర వివాదం గురించి వివరించడానికి మేము ఇష్ట పడటము లేదు. మేము అన్ని ప్రశ్నలను మరియు వివాదములను, రెండు వైపుల వారికి అందుబాటులో ఉంచాము. హైకోర్టు దానిని దాని స్వంత యోగ్యతలో నిర్ణయించడానికి వారికే తెరచి ఉంచినాము.

39. పై విషయాలను దృష్టిలో ఉంచుకోని, మేము హైకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసినాము. రిట్‌పిటిషన్ నెంబర్. 31393 / 2015 ను, హైకోర్టు చట్టప్రకారము దాని స్వంత అర్హతలపై కొత్తగా పరిగణలోనికి తీసుకొని పరిష్కరించవలెను. పెండింగ్‌లో ఉన్న అన్ని ధరఖాస్తులు కూడ పరిష్కరించబడినవి. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఆర్డర్ లేదు.

<u>సివిల్ అప్పీల్ నెంబర్ . 3349 / 2019</u>

40. ఈ సివిల్ అప్పీల్ నెంబర్ . 7574 / 2014 మరియు ఇతర కేసులతో అనుసంధానము చేయబడినది. ఏదేమైనా, ఆ సందర్భాలలో, రిట్ పిటిషన్‌ను పేర్కొన్న నిబంధన ప్రకారం సూచించిన డిపాజిట్ యొక్క షరతును పాటించడంలో సంబంధిత రిట్ పిటిషనర్ విఫలమయ్యారనే ఏకైక కారణముతో సంబంధిత రిట్ పిటిషన్ (లు) పరిశీలనలో ఉన్నా, సంబంధిత రిట్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించినది. ఈ కేసులో, అసలు ఒరిజనల్ అసెస్‌మెంట్ ఆర్డర్‌కు సవాలుకు సంబంధించిన విషయాలపై ఏ కేసులోను హైకోర్టు పరిగణలోనికి తీసుకొనలేదు.

ప్రస్తుత అప్పీలల్‌లో, సివిల్ అప్పీల్ నెంబర్‌లో ఇప్పటికి నిర్ణయించిన సివిల్ అప్పీల్ నెంబర్. 7574/2014 లోని నిర్ణయాన్ని, అప్పీల్ దారుడు చేసే ఆందోళన వినలేము, ఎందుకనగా అప్పీలుదారుడు నిర్దిష్ట ట్యాక్స్ బకాయిలు అప్పీలు అధారిటి పరిశీలను ముందే చెల్లించినట్లు, మా దృష్టికి ఏమియు తీసుకొని రాలేదు.

41. ఏమైనప్పటికి, అసలు ఒరిజినల్ ఉత్తర్వు సవాలు యొక్క అర్హతలను హైకోర్టులో సవాలు చేసినను, రిట్ అధికార పరిధిని ఉపయోగించుకోవడంలో మరియు ఆ విషయంలో ఇరు పార్టీలు ఎటువంటి వాదనను ప్రవేశ పెట్టనందున, మొదటి అప్పిలేట్ అధారిటి ఆమోదించిన ఒరిజినల్ ఆర్డర్‌కు సవాలుపై విడిగా, ఈ విజ్ఞప్తిని విడదీసి మరియు దానిని ప్రత్యేకముగా వినాలని నిర్దేశించడము సముచితమని మేము భావించు చున్నాము. తదను గుణంగా అప్పీలు కొనసాగవలెను.

.....

(ఏ.ఎమ్.ఖన్‌విల్‌కర్) - న్యాయమూర్తి

.....

(అజయ్ రస్తోగి) - న్యాయమూర్తి

న్యూఢిల్లీ ,
జూలై 10, 2019.

గమనిక :- స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు. అతడు / ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లము గల తీర్పు ప్రామాణికమైనది.